## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:211 | శుక్రవారం ఫిబ్రవరి 27, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే

## శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో సీఎం రేవంత్



తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ, ఆధిపత్యాన్ని సహించబోరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించి.. నియామక పత్రాలు అందించామన్నారు. గ్రూప్ 1, 2 ఉద్యోగుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని అన్నారు. బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించాం. అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించాం. మీరంతా శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగాల్లో చేరుతున్నారు. ప్రభుత్వం మిమ్మల్నే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోంది. మీ ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలవుతాయి. మేం ఎన్ని పాలసీలు చేసినా.. దాని అమల్లో మీరే చాలా ముఖ్యం. బాధ్యతాయుతమైన పదవుల్లో చేరుతున్నారు. ఉద్యోగవిరమణ రోజు వరకు ఇదే స్ఫూర్తితో పని చేయాలి' అని దిశానిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న 271 మంది గ్రూప్-1, 171 మంది గ్రూప్-2 అధికారులు, 51 మంది మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు

### ఇన్‌స్టాలో వంద మిలియన్లు దాటిన ఫాలోవర్లు






భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో 100 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు కలిగిన తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డును నెలకొల్పారు. 2014లో ప్రధాని మోదీ తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు. యువతరానికి కనెక్ట్ కావడంతో ఆయన ఫాలోవర్ల సంఖ్య నాటి నుంచీ పెరుగుతూనే ఉంది. ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని మోదీ తరువాతి స్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. ఆయనను ఇన్‌స్టాలో ఫాలో అయ్యే వారి సంఖ్య 43.2 మిలియన్‌లు. ఆ తరువాతి స్థానాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో (15 మిలియన్ ఫాలోవర్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా (14.4 మిలియన్ ఫాలోవర్లు),

2లో

## తాగునీరు కలుషితమైతే ఉపేక్షించేది లేదు.. ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు



అమరావతి: శ్రీకాకుళంలో డయేరియా కేసులు వెలుగు చూస్తున్న వేళ ఏపీ మున్సిపల్ శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. తాగునీరు కలుషితమైతే కమిషనర్లను ఉపేక్షించేది లేదని హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో కలుషితం కాని.. సురక్షిత నీరు అందించేలా ఎస్‌వోపీ జారీ చేసింది. అన్ని మున్సిపాలిటీల్లో తాగునీటి పైప్‌లైన్లు తనిఖీ చేయాలని ఆదేశాలిచ్చింది. డ్రైనేజీల్లో నీరు నిలవకుండా వెంటనే చర్యలు చేపట్టాలని పేర్కొంది.

## కల్తీ నెయ్యిపై చర్చకు వైకాపాకి భయమెందుకు?: పయ్యావుల



అమరావతి: కల్తీ నెయ్యి అంశంపై శాసనమండలిలో గందరగోళం నెలకొంది. చర్చకు ప్రతిపక్షానికి ముందుగా అవకాశం ఇస్తామని మండలి ఛైర్మన్ మోషేను రాజు అన్నారు. దీంతో ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్ వద్దంటారా అంటూ మంత్రి పయ్యావుల కేశవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

2లో

## ఇంటికో డీసీఎం పంపి కూలగొడతారా?: ఈటల

ఇళ్ల కూల్చివేతలపై ఆగ్రహం: ఖమ్మంలో "ఇంటికో డీసీఎం" పంపి మరీ ఇళ్లను కూలగొడుతున్నారని, పేద ప్రజల ఆవేదన ప్రభుత్వానికి పట్టడం లేదని మండిపడ్డారు.

భూ ఆక్రమణల ఆరోపణ: రాష్ట్రంలో పెద్దలు వేల కోట్ల విలువైన భూములను ఆక్రమించుకున్నా పట్టించుకోవడం లేదని, కూకట్‌పల్లి ఎల్లమ్మ బండ వద్ద 120 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనా చర్యలు లేవని విమర్శించారు.



2లో

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ.. జీఏడీ ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా



2లో

హైదరాబాద్: తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

## వాయుసేన విన్యాసాలు.. 'ప్రచండ్'లో ప్రయాణించనున్న రాష్ట్రపతి



2లో

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాజస్థాన్‌లో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం జైసల్మేర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌ను సందర్శించనున్నారు. ఈ సందర్భంగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ 'ప్రచండ్' లో గగన విహారం చేయనున్నారు.

## ప్రభుత్వానికి సలహా ఇవ్వకపోవడం దురదృష్టకరం: పొంగులేటి

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రాజెక్టులపై మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ వ్యాఖ్యలు సరికాదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వారిద్దరూ అబద్ధాలు ఆడుతున్నారని ఆక్షేపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత పదేళ్లు దొరల పాలన సాగిందన్నారు. " రూ.1.08 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి.. నాలుగేళ్లలో కేవలం 110 టీఎంసీలు మాత్రమే అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ హయాంలోనే బ్యారేజీలు కుంగాయి. బీఆర్ఎస్, భాజపా ఫెవికాల్ బంధం మనకు కనిపిస్తోంది. నీటి అంశంలో రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి ప్రభుత్వం వెనక్కి వెళ్లేది లేదు. ఈ విషయంలో ప్రభుత్వానికి బీఆర్ఎస్ సలహా ఇవ్వకపోవడం దురదృష్టకరం" అని పొంగులేటి అన్నారు. 2లో..



## రాయలసీమకు నిజమైన ద్రోహి జగనే: మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి: రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఏపీ శాసనమండలిలో అధికార తెదేపా, ప్రతిపక్ష వైకాపా సభ్యుల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభ దద్దరిల్లింది. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం ఆపిందని.. ఆ ప్రాంతానికి సీఎం చంద్రబాబు అన్యాయం చేశారని వైకాపా సభ్యులు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వంతో లాలూచీ పడి ప్రాజెక్టును నిలిపివేశారని ఆ పార్టీ సభ్యులు ఇషాక్ బాషా, రామసుబ్బారెడ్డి ఆరోపించారు.

2లో

## డయేరియా నివారణకు అన్ని చర్యలు తీసుకున్న ప్రభుత్వం

### ముందస్తు చర్యలతో ప్రాణనష్టాన్ని నివారించిన అధికారులు

### డయేరియాప్రాంతాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్ పర్యటన



డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గురువారం పర్యటించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం శ్రీకాకుళం కార్పొరేషన్‌లో డయేరియా అదుపులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వం డయేరియా వ్యాప్తి జరుగుతుందని తెలిసిన వెంటనే అన్ని రకాల చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుతానికి 102 మంది మాత్రమే చికిత్స పొందుతున్నారని.. మొత్తం 120 కేసులు రిపోర్ట్ అయ్యాయని వెల్లడించారు. ప్రజలను ఆదిలోనే అప్రమత్తం చేయటంతో ప్రాణనష్టం నివారించగలిగామని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించిందని అన్నారు. 2లో..

## విహెచ్, జెట్టిలకు రాజ్యసభ ఇవ్వాలి

### ఆ ఇద్దరి సభ్యతంవాలపై ఆలోచన చేయాలని ఖర్గేను కలిసి కోరిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



2లో

తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి ఇవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు.

## మండలిలో సోము వీర్రాజుపై దాడికి వైకాపా సభ్యుల యత్నం

అమరావతి: ఏపీ శాసన మండలిలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు పైకి వైకాపా సభ్యులు ఇజ్రాయెల్, విక్రాంత్, రమేశ్ యాదవ్ దూసుకెళ్లారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం పూర్తయిన తర్వాత చర్చకు వైకాపా సభ్యులు




2లో

# ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 26, 2026 : మంచిర్యాల





జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, టి.జి.ఎస్.డబ్ల్యూ. రెసిడెన్షియల్ పాఠశాల/జూనియర్ కళాశాల (బాలికలు) లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని, పరీక్ష సమయంలో 163 బి. ఎన్. ఎస్. ఎస్. సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడగల ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను సందర్శించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పండగలా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుక.

**●గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:





ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇళ్లు కల్పించేందుకు తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం లో భాగంగా పినపాక నియోజక వర్గంలో ఇప్పటికే 4500 ఇళ్ళు వివిధ దశల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ పథకం కోసం ప్రభుత్వం 5లక్షల రూపాయలు నేరుగా లబ్ధిదారులకు ఇస్తుండగా, లబ్ధిదారులు వారికి నచ్చిన విధంగా ఇళ్ళు నిర్మించుకొనుచున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇళ్ల దాదాపు 60 శాతం వరకు నిర్మాణాలు చివరి దశలో ఉండగా పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల కు గృహప్రవేశాలు జరుగుతున్నాయి. ఈ రోజు అశ్వాపురం మండలంలో రామచంద్రాపురం లోని సత్యనారాయణపురం కాలనీ లో లబ్ధిదారులైన వాంకుడోత్ విజయ - థావు లకు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా జరిగింది. లబ్ధిదారులు మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చాకే మేము ఇల్లు కట్టుకోగలిగాం లేదంటే మేము గుడిసెల్లో నే బ్రతకాల్సి ఉండేది అంటూ ఇల్లు ఇచ్చినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి పాయం వెంకటేశ్వర్లు కి ఆనందంతో ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి పేద వాడి సొంతింటి కలను నెరవేర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని, అర్హులైన అందరికీ ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది అని, ఈ ఏడాది మార్చి తర్వాత రెండో విడతలో మళ్లీ 4500 ఇల్లు వస్తాయని అర్హులైన అందరికీ తప్పకుండా ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో సిడిపిఓ రేవతి, , ఎం పి డి ఓ, ముత్యాలరావు, హౌసింగ్ డి ఈ సబయ్ రామ్, ఏపిఎం సీతారామయ్య, ఏఈ ఉదయ్ కుమార్, టీజీ ఎన్పీడీసీఎల్ సబ్ ఇంజనీర్ మణిదీప్ అశ్వాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, బూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఊసా అనిల్ కుమార్, సర్పంచ్ లు బూరెడ్డి స్వాతి, కుంజా జాను, మచ్చా నరసింహా రావు లు నాయకులు ఏనుగు కృష్ణారెడ్డి, కొడాలి వెంకటేశ్వరరావు, మోగిళ్ళ వీరారెడ్డి, లంకమల్ల కొండలరావు, రాగం మల్లయ్య, మానాది వెంకన్న, ఎనిక రవి, బచ్చు వెంకటరమణ, సామా కృష్ణా రెడ్డి, చుంచు ఏకాంబరం, కాకా అశోక్, పగడాల రామిరెడ్డి, బరాజు సంపత్, గొడ్ల నాగేశ్వర రావు, లంకమల్ల రమేష్, కాకా అశోక్, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, తాటి రాంబాబు పర్సబోయిన రాధాకృష్ణ, చింతలపూడి రాజశేఖర్, జానపాటి నట శేఖర్, కమ్మని సత్యనారాయణ, కాకా సర్వేశ్, కురం నరసింహా రావు, జినక నాగయ్య,, పోడియం రమేష్, సోడే రాజు, ఇర్పా శ్రీను, కాకా సందీప్, ఆవుల రమణయ్య, కాసిబోయిన వీరయ్య, తోకల వీరయ్య, కొమ్ము భద్రయ్య, వాంకుడోత్ కృష్ణ, పోడియం మల్లేశ్వర రావు, వాంకుడోత్ వెంకన్న, మిట్టకంటి అఖిల్ రెడ్డి, గోపగాని శివ, గొడుగు ఎల్లయ్య, నూకల సంపత్, మురికిపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాప కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26



ఎల్లారెడ్డిపేటభారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న కులోన్మాదం మతోన్మాదం ఇంకా పెట్రేగిపోతునే ఉందని ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీల ఎల్లారెడ్డిపేట మండల ఐక్య పోరాట సమితి సలహాదారున్యాయవాది పసుల కృష్ణ అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల ఐక్య పోరాట సమితి రజక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని గురువారం పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్య పోరాట సమితి మండల సలహాదారు న్యాయవాది పసుల కృష్ణ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో జరిగిన పాప హత్య కేసులో అక్కడి పోలీసులు 8 మందిపై కేసులు నమోదు చేసి అందులో కేవలం ముగ్గురినే అరెస్టు చూపిన పోలీసులది కంటి తుడుపు చర్య అని ఆయన అన్నారు, 8 మంది పై హత్య కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపి పాప కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ఫిబ్రవరి 18వ తేదీన నాగర్ కర్నూల్ లోని దేవాలయం లోకి రజక కులానికి చెందిన ఆమే ఆమే భర్త కుటుంబ సభ్యులు కలిసి దర్శనానికి వెళ్లగా పెత్తందారులు గుడిలోనికి వెళ్ళకుండా అడ్డుకోవడంతో పాటు ఆమె ప్రశ్నించినందుకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఆమెను ఆమె భర్తను కొట్టి పాపను తన్నడంతో పాప మరణించిందని ఆ పాప మరణానికి కారకులైన వారిని అక్కడి డిఎస్పి సీఐ ఎస్సై లు హత్య నేరం కేసు నమోదు చేయకుండా వదిలిపెట్టి బాధితులపైనే కేసులు నమోదు చేయడం ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు గతంలో కులోన్మాదం వల్ల చుండూరు కారంచేడు సంఘటనలు జరిగాయని ఇలాంటి సంఘటనలు జరగకుండా భారత రాజ్యాంగం అమలు చేసుకుంటున్న ఈ తరుణంలో ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు దేవాలయాల్లో దేవుని దర్శించుకునే హక్కు అందరికీ భారత రాజ్యాంగం ప్రకారం కల్పించబడిందన్నారు, ఎం ఆర్ పి ఎస్ మహాజన్ సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ , బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరస కృష్ణా హరి, బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కంచర్ల రాజు మాట్లాడుతూ కులం లేదు మతం లేదు అనే వక్తలు వారికి బుద్ధి చెప్పాలన్నారు, ఇప్పటికైనా మీ మైండ్ సెట్ ను మార్చుకోని బుద్ధి తెచ్చుకోవాలని వారి హెచ్చరించారు, చైనా రష్యా ఇతర దేశాలతో పోటీపడే స్థాయిలో ఉన్న భారతదేశం కులోన్మాదం మతోన్మాదంతో పోటీ పడలేమన్నారు,

ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు కంచర్ల నర్సింలు ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీల ఐక్య కార్యచరణ కమిటీ మండల కన్వీనర్ బండారి బాల్రెడ్డి ప్రతినిధులు కదిరే భాస్కర్ గౌడ్ , సాయి ప్రేమ్ , ఎడ్ల రాజ్ కుమార్ ఎడ్ల సందీప్ , లింగాల సందీప్ , జి మల్లేశం, జి సురేష్ పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అంగూరి ప్రవీణ్, బీపేట మల్లేష్ మందాటి రాజు యాదవ్, మానుక నాగరాజు యాదవ్ దండు శ్రీనివాస్ ముదిరాజ్, రవి జుబేర్, జీడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీకి సంబంధించిన సమస్యల గురించి ఫిర్యాదు చేయగలరు.

**నేడే డయల్ యువర్ డిఎం**

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26



కుషాయిగూడ పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కుషాయిగూడ డిపో మేనేజర్ వి .వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు కావున ఆర్టీసీకి సంబంధించిన సమస్యలు సూచనలు మరియు ఫిర్యాదులను మా దృష్టికి తీసుకురావాలనీ, అలాగే మా సేవలను అభివృద్ధి పరచుకునే అవకాశం కల్పించగలరని కోరారు.సంప్రదించవలసిన ఫోన్ నంబరు 9959226145 చేయగలరని కోరారు

# నూతన దంపతులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



అశ్వాపురం మండలం ,గొల్లగూడెం గ్రామపంచాయతీ వాస్తవ్యులు గౌరిశెట్టి పుల్లారావు అరుణ దంపతుల కుమార్తె ప్రవీణ వెడ్స్ వినోద్ వివాహ వేడుకలో గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా దంపతుల దాంపత్య జీవితం ఆనందం, ఐశ్వర్యం, సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షిస్తూ, వివాహ బంధం కుటుంబ వ్యవస్థకు బలమైన పునాది అని తుళ్లూరి బ్రహ్మయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లగూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పొడియం అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బల నాగేశ్వరరావు, నంబూరి వెంకటేశ్వరరావు, తోట సత్యనారాయణ, కడారి రాంబాబు, తోట విష్ణువర్ధన్ తదితరులు స్థానిక నాయకులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా చాహత్ బాజ్‌పాయ్ నియామకం

ఎల్కతుర్తి ఫిబ్రవరి 26(జనసముద్రం)



హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్గా ఐఏఎస్ అధికారి చాహత్ బాజ్‌పాయ్ నియమితులయ్యారు. ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా విధులు నిర్వహిస్తున్న ఆమెను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసి హనుమకొండ జిల్లా కలెక్టర్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటివరకు హనుమకొండ కలెక్టర్గా కొనసాగిన స్నేహ శబరిష్ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్గా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో చాహత్ బాజ్‌పాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు.అదనపు బాధ్యతలు కూడా చాహత్ బాజ్‌పాయ్ కలెక్టర్ హోదాతో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్గా కూడా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు. దీంతో జిల్లా పరిపాలనతో పాటు నగర అభివృద్ధి కార్యక్రమాలపై సమన్వయం మరింత బలపడనుంది.పరిపాలనా అనుభవం చాహత్ బాజ్‌పాయ్ ఇప్పటికే పలు కీలక హోదాల్లో పనిచేసి పరిపాలనా అనుభవాన్నిసంపాదించారు.నగరాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశుధ్య నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో ఆమె తీసుకున్న నిర్ణయాలు మంచి ఫలితాలను ఇచ్చినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.జిల్లా అభివృద్ధిపై దృష్టి హనుమకొండ జిల్లాలో సాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ఆదాయ శాఖ పరిపాలన, భూ సమస్యల పరిష్కారం, పరిశ్రమల ప్రోత్సాహం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై ఆమె ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా ప్రజల నుండి వచ్చే వినతులు, ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచే దిశగా చర్యలు తీసుకునే అవకాశముంది.

పరిపాలనా మార్పులు రాష్ట్ర ప్రభుత్వ తాజా బదిలీలతో హనుమకొండ జిల్లాలో పరిపాలనా మార్పులు చోటుచేసుకున్నాయి. కొత్త కలెక్టర్ బాధ్యతల స్వీకరణతో జిల్లా అభివృద్ధికి మరింత ఊపు నందుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# శిశువు మృతి ఘటనపై మల్కాజ్‌గిరిలో ఆవేదన ర్యాలీ..






**●సమగ్ర దర్యాప్తుతో న్యాయం చేయాలని డిమాండ్..**

మల్కాజిగిరి 26 ఫిబ్రవరి, జనసముద్రం న్యూస్ :

నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలో రెండు నెలల శిశువు మృతి చెందిన సంఘటనపై మల్కాజ్‌గిరిలో తీవ్ర ఆవేదన వ్యక్తమైంది. బుధవారం రాత్రి బీసీ, ఎస్సీ కులాల నాయకులు బత్తిని నరసింహ గౌడ్, కాసర్ల నాగరాజు ఆధ్వర్యంలో అనుటిక్స్ చౌరస్తా నుండి మల్కాజ్‌గిరి చౌరస్తా వరకు కొవ్వొత్తులతో నిశ్శబ్ద నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జాతర సమయంలో గ్రామంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు ఘర్షణకు దారితీసినట్లు తెలిపారు. ఆ సంఘటనలో పసిపాప ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

ఘటనపై వేగవంతమైన, పారదర్శక దర్యాప్తు చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ పూర్తి చేసి నిందితులకు శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అలాగే విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కరుణం గోపి, టి.ఎన్. కృష్ణ, జీనుకుంట్ల రమేష్ గౌడ్, జీ.డి. బాలచందర్, జీ.డి. నవీన్ గౌడ్, పి. రామకృష్ణ, బక్క నాగరాజు, నర్సింగరావు, కె. సంపత్, గౌతం రాజు, పి. సత్యనారాయణ, ఎం. శ్రీనివాస్, నరహరి గౌడ్, వీరస్వామి, డి. రాజు, శ్రీనివాస్, దర్శనం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆఫ్ అర్బన్ బయో సిటీగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న సునంద రెడ్డి

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 27



సునంద రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆఫ్ అర్బన్ బయో సిటీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించారు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ గతంలో జిహెచ్ఎంసి పరిధిలో ఉండేది, కానీ తెలంగాణ ప్రభుత్వం జిహెచ్ఎంసిను మూడు భాగాలుగా విభజించరు, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది మున్సిపల్ కార్పొరేషన్‌లో 3 జోన్లు, 14 సర్కిళ్లు, 74 వార్డులు ఉన్నాయి.సునంద రెడ్డి నేతృత్వంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆఫ్ అర్బన్ బయో సిటీ గా బాధ్యతలు స్వీకరించడం ఒక కీలకమైన పరిణామం.?ముఖ్యంగా నగరాల్లో పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి, పచ్చదనాన్ని మెరుగుపరచడానికి మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ఈ పదవి చాలా కీలకమైనది అని తెలిపింది వారి ఆధ్వర్యంలో మల్కాజిగిరి ప్రాంతం మరింత పర్యావరణ హితంగా మారుతుందని ఆశించవచ్చు. అంటున్న మున్సిపల్ సిబ్బంది

# గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి,

●మంచిర్యాలజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,(ఐఏఎస్)

●రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,(ఐపీఎస్),

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 26, 2026:





గోదావరి పుష్కరాల నిర్వహణకు పూర్తి కార్యచరణ సిద్ధం చేయగలరు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు లతో కలిసి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై దేవాదాయ, పోలీస్, రెవెన్యూ, వైద్య, విద్యుత్, మత్స్య, నీటిపారుదల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు దక్షిణాది కుంభమేళా తరహాలో ఉంటాయని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరి నది పరివాహకంలో అనువైన ప్రాంతాలలో పుష్కరాల ఏర్పాట్ల కొరకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా జిల్లాలోని గోదావరి నది తీర ప్రాంతాలలో పుష్కర ఘాట్ల ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి కార్యచరణ సిద్ధం చేయాలని తెలిపారు. అధిక సంఖ్యలో మంచిర్యాల పట్టణంలోని గోదావరి తీరంలో పుష్కర స్నానాలు ఆచరిస్తారని, తరువాత గూడెంలో అధిక సంఖ్యలో భక్తులు పుష్కర స్థానాలకు హాజరవుతారని తెలిపారు. పార్కింగ్, హోల్డింగ్ ఏరియా, పందల్ ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, ప్రజా రవాణా వ్యవస్థ, డ్రోన్ ద్వారా పర్యవేక్షణ, పుష్కర ఘాట్ ప్రాంతాలలో లైటింగ్, త్రాగునీటి ఏర్పాట్లపై ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని, ఈ విషయమై త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రితో సమీక్ష ఉంటుందని తెలిపారు. ఈ మేరకు రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో ప్రతిపాదనలు, కార్యచరణ సిద్ధం చేసి అందించాలని తెలిపారు. పుష్కరాలలో భక్తుల సంఖ్య అంచనా ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఈ క్రమంలో మంచిర్యాలలో 2 లక్షల మంది, వేలాలలో 50 వేల మంది, చెన్నూరు ప్రాంతంలో సైతం అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. నీటిపారుదల శాఖ నివేదిక ఆధారంగా నూతన ఘాట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వెలుతురు, పారిశుద్ధ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కార్యచరణ రూపొందించాలని తెలిపారు. భక్తుల సంరక్షణ దిశగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో పుష్కర స్నానాల ప్రాంతాలలో గజా ఈతగాళ్లను ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండాలని, పుష్కరాల నిర్వహణ కొరకు నోడల్ అధికారులను నియమించడం జరుగుతుందని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,(ఐపీఎస్), మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు అంచనాలకు మించి భక్తులు వచ్చే అవకాశం ఉందని, కార్యచరణ రూపొందించడంలో జాగ్రత్తలు వహించాలని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో కార్యచరణ రూపొందించాలని, పుష్కరాల సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తదనగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. పుష్కర ఘాట్ల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్(ఐఏఎస్),

●మంచిర్యాల డి.సి.పి ఏ. భాస్కర్,( ఐపీఎస్)

ఫిబ్రవరి 26, 2026: మంచిర్యాల





జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రమాదాల నివారణల భాగంగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రహదారులపై వాహనాల వేగాని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటుఎ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచిర్యాల డి.సి.పి. ఏ. భాస్కర్, మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల నివారణను 20 శాతం మేర తగ్గించేలా లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, మంచిర్యాల జిల్లాలో హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌లో మౌలిక వసతుల బలోపేతం

●రూ.30 లక్షల సీసీ రోడ్ పనులకు శ్రీకారం..

మల్కాజిగిరి 26 ఫిబ్రవరి (జనసముద్రం న్యూస్):



మల్కాజిగిరి నియోజకవర్గం, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్‌లో లైఫ్ హాస్పిటల్ సమీపంలో సుమారు రూ. 30 లక్షల వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ కాలనీ వాసులతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వై. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, ప్రాంత ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. వర్షాకాలంలో రోడ్డు దెబ్బతినకుండా, నీటి నిల్వ సమస్యలు రాకుండా నాణ్యత ప్రమాణాలతో నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ అసోసియేషన్ సభ్యులు నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ముత్యం రెడ్డి, జాన్, కాశి రెడ్డి, వైబీఆర్‌కే ప్రసాద్, పద్మావతి, మల్లేష్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్ తదితరులు హాజరయ్యారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 26:



తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కుల నరేష్ అన్నారు, భీమారం గ్రామానికి చెందిన సెగ్యం లక్ష్మి బొంద్యాలు, మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న తరుణంలో, పేద కుటుంబానికి చెందిన వారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకు పోవడంతో వెంటనే 2,00,000, రెండు లక్షల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేసినట్టు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కుల నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేద ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నట్టు, చెన్నూర్ నియోజకవర్గం లో పెద్ద ఎత్తున సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధిత కుటుంబాలను ఆదుకుంటున్నట్టు, ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానికులు సూరంశ్యాం సుందర్, కోట రాజేష్, కొక్కుల మహేష్, దుర్గం మధుసూదన్, సెగ్గం లింగేష్, కార్తీక్, సంజయ్, కొమ్ము సురేందర్ పాల్గొన్నారు

## రాజన్న సిరిసిల్ల జిల్లా పూర్తిస్థాయి కలెక్టర్‌గా గరీమా అగ్రవాల్

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి జనవరి 26



జిల్లా కలెక్టర్‌గా గరీమా అగ్రవాల్ నియమితులయ్యారు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన విభాగం జీవో ఆర్టీ నంబర్ 290 ద్వారా అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది 2019 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి అయిన గరీమా అగర్వాల్ ప్రస్తుతం జిల్లా అదనపు కలెక్టర్‌గా (స్థానిక సంస్థలు) విధులను నిర్వహిస్తున్నారు గత కొంతకాలంగా ఆమె జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తుండగా ప్రభుత్వం ఇప్పుడు ఆమెను పూర్తిస్థాయి కలెక్టర్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది జిల్లా యంత్రాంగంపై ఇప్పటికే మంచి పట్టున్న గరీమా అగర్వాల్ నియామకం పట్ల స్థానిక అధికారులు మరియు ప్రజల నుంచి సానుకూల స్పందన వ్యక్తమవుతోంది ఇన్చార్జ్ కలెక్టర్‌గా జిల్లాలోని అభివృద్ధి పనులు ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె చురుకైన పాత్ర పోషించిన సంగతి తెలిసిందే ఇప్పుడు పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టనుండటంతో జిల్లా మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని భావిస్తున్నారు.

## కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గరిమ అగ్రవాల్

●శుభాకాంక్షలు తెలియజేసిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అధికారులు

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధిఫిబ్రవరి -26



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఇంచార్జి కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ అక్టోబర్ 23 వ తేదీ 2025 న బాధ్యతలు స్వీకరించారు. గరిమ అగ్రవాల్ ని కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కు అర్చకులు ఆశీర్వచనం అందించారుఅదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారుకార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బోరు మోటార్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

జనసముద్రంరాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26



ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మైనార్టీ ఫంక్షన్ హాల్ దగ్గర బోరు మోటర్ ను గురువారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ దృష్టికి మైనార్టీలకు నీటి ఇబ్బంది ఉన్నదని తెలియజేయడం జరిగిందన్నారు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ బోరు వేసి మోటార్ ను పంపించడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొమ్మాటి నర్సయ్య ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి. గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్కే జాఫర్. నాయకులు షేక్ గౌస్ సిరిపురం మహేందర్ దొమ్మాటి రాజు షేక్ సమ్మద్ నన్నేమియా పాల్గొన్నారు

## మహోన్నత చరిత్ర కలిగిన ప్రాంతం "గాంధారి ఖిల్లా"

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 26, 2026 : మంచిర్యాల



జిల్లాలోని మందమర్రి మండలంలోని గాంధారి ఖిల్లాకు మహోన్నత చరిత్ర ఉందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో నాయక్ పోడు, సేవా సంఘం ప్రతినిధి పల్ల సత్యనారాయణ, పుస్తక రచయిత మేసినేని రాజన్న, . నాయక్ పోడు, హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధి గంజి రాజన్న, జిల్లా ప్రతినిధులు పెద్ది రాజన్న, గాంధారి మైసమ్మ ఆలయ కమిటీ ప్రతినిధి దైనేని రమేష్ లతో కలిసి గాంధారి ఖిల్లా చరిత్ర భాగం-1 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ పూర్వకాలం ఈ ప్రాంతంలో పాండవులు పర్యటించినట్లు చరిత్ర ఉందని, గిరిజనులు పాండవులను ఆరాధ్య దైవాలుగా కొలుస్తారని తెలిపారు. తెలంగాణలో వనదేవతలను కొలిచే ఆచారం ప్రసిద్ధి పొందిందని, ఈ క్రమంలో గాంధారిఖిల్లా మైసమ్మను దేవతగా కొలుస్తారని తెలిపారు. మహోన్నత చరిత్ర కలిగిన గాంధారి ఖిల్లా ప్రాంత వైభవాన్ని, చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పుస్తక రచన చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు సన్మానం

జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 27 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్



హుజూర్నగర్ లోని పదో వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రణబోతు పద్మా రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా కౌన్సిలర్లుగా ఎన్నికైన 8 9 10 11 వార్డులకు చెందిన కోల ఉదయభాను, బుల్లెద్దు ధనమ్మ,చనగాని సైదులు, పులిచింతల వెంకటరెడ్డి,లకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా పద్మా రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలన్నారు. కార్యక్రమంలో కె,నాగేశ్వరరావు, జడ శ్రీనివాసు, కోటయ్య, వెంకటేశ్వర్లు, జైలు, అభి, లింగరాజు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా అంకిత్ ఐఏఎస్ పదవీ బాధ్యతలు స్వీకరణ.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా అంకిత్, ఐఏఎస్ గురువారం సాయంత్రం 06:19 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సదర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండి జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మరియు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్ నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను నూతన కలెక్టర్‌కు పరిచయం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా మరియు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత, ప్రజాహితం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు .జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్‌కు భద్రాచలం పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో జరిగింది.జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్, ఐఏఎస్‌ను ఇల్లందు క్రాస్ రోడ్‌లో గల సింగరేణి గెస్ట్ హౌస్ వద్ద కొత్తగూడెం ఆర్డీవో మధు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఐడీఓసి కార్యాలయానికి చేరుకుని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# పర్యావరణ ప్రేమికులతో రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీ వెయ్యాలి.....

**● హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న....**

**మహబూబాబాద్ ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 26**



మహబూబాబాద్ పట్టణం నూతన గృహ ప్రవేశం చేసుకుంటున్న జలగం వీరస్వామి.శోభ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి వారికి నేరేడు మొక్కను బహూకరించిన ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద వెంకన్న. నేను ఇచ్చిన ఈ మొక్క ఆక్సిజన్ ఇస్తుంది అని దీనితో పాటు ఇది ఒక గొప్ప ఆయుర్వేద చెట్టు అని ఈ లాంటి మొక్కలను ప్రభుత్వం స్కూల్స్.కాలేజీలో.గ్రీన్ ల్యాండ్స్. రోడ్స్ కు ఇరువైపులా ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటిన ఈ రోజు తెలంగాణ రాష్ట్రం పచ్చదనంతో కూడిన రాష్ట్రంగా చూడవచ్చని దైద వెంకన్న మాట్లాడుతూ అన్నారు.ఇలాంటి వాటిని ఒక్కసారి ఊహించుకొని చూడండి ఎంత ఆనందంగా ఉంటుందో మరి ఇలాంటి ఆనందం నిజంచేస్తే ఇంక మానవుని జీవితం లో మనసుకు వచ్చే ఆనందాలకు అద్దులు వుండవని తెలిపారు.అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ప్రకృతి ప్రేమికుల ద్వారా మొక్కలు నటించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక కమిటీ వేసి అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని కాపాడాలని కోరారు. నేను 18 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం నా భాద్యతగా కృషి చేస్తున్నానని అన్నారు దీని ద్వార నేను పొందిన ఆనందం వేల కట్టలేనిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘమిత్ర గౌరవ అధ్యక్షులు వేల్పుల వీరస్వామి.గుడెల్లి నాగయ్య. కొమిరె ఉప్పలయ్య.సంఘమిత్ర మహిళలు పాల్గొన్నారు.

# శిశువు మృతి ఘటనపై మల్కాజ్‌గిరిలో ఆవేదన ర్యాలీ..

**● సమగ్ర దర్యాప్తుతో న్యాయం చేయాలని డిమాండ్..**

**మల్కాజిగిరి 26 ఫిబ్రవరి, జనసముద్రం న్యూస్ :**



నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలో రెండు నెలల శిశువు మృతి చెందిన సంఘటనపై మల్కాజ్‌గిరిలో తీవ్ర ఆవేదన వ్యక్తమైంది. బుధవారం రాత్రి బీసీ, ఎస్సీ కులాల నాయకులు బత్తిని నరసింహ గౌడ్, కాసర్ల నాగరాజు ఆధ్వర్యంలో అనుటిక్స్ చౌరస్తా నుండి మల్కాజ్‌గిరి చౌరస్తా వరకు కొవ్వొత్తులతో నిశ్శబ్ద నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జాతర సమయంలో గ్రామంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులు ఘర్షణకు దారితీసినట్లు తెలిపారు. ఆ సంఘటనలో పసిపాప ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఘటనపై వేగవంతమైన, పారదర్శక దర్యాప్తు చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ పూర్తి చేసి నిందితులకు శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. అలాగే విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కరుణం గోపి, టి.ఎన్. కృష్ణ, జీనుకుంట్ల రమేష్ గౌడ్, జీ.డి. బాలచందర్, జీ.డి. నవీన్ గౌడ్, పి. రామకృష్ణ, బక్క నాగరాజు, నర్సింగరావు, కె. సంపత్, గౌతం రాజు, పి. సత్యనారాయణ, ఎం. శ్రీనివాస్, నరహరి గౌడ్, వీరస్వామి, డి. రాజు, శ్రీనివాస్, దర్శనం తదితరులు పాల్గొన్నారు.

# దండపెల్లి గ్రామంలో ఆస్తి వివాదం కారణంగా అంత్యక్రియలకు అడ్డంకి -- ఉద్రిక్తత

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 26(జనసముద్రం)**



హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పరిధిలోని దండపెల్లి గ్రామంలో ఆస్తి వివాదం కారణంగా అంత్యక్రియలు తాత్కాలికంగా నిలిచిపోవడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.గ్రామానికి చెందిన ఉడుత సత్తమ్మ బుధవారం ఉదయం అనారోగ్యంతోమృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు ఇప్పటికే మృతిచెందగా, చిన్న కుమారుడు బంధువులతో కలిసి అంత్యక్రియల ఏర్పాట్లు ప్రారంభించాడు.అయితే మృతురాలి కుమార్తె ఆస్తి విషయంలో తనకూ హక్కు ఉందని పేర్కొంటూ, ముందుగా ఆస్తి సమస్యను పరిష్కరించకపోతే దహన సంస్కారాలు నిర్వహించవద్దని అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో అంత్యక్రియలు నిలిచిపోయి గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.
విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలతో చర్చించారు. ముందుగా అంత్యక్రియలు నిర్వహించి, ఆస్తి వివాదాన్ని తరువాత చట్టపరంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అయినప్పటికీ కుమార్తె తన అభిప్రాయాన్ని మార్చుకోకపోవడంతో కొంతసేపు ఉద్రిక్తత కొనసాగింది.గ్రామ పెద్దలు కూడా ఇలాంటి సందర్భాల్లో పరస్పర అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. చివరకు పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు సమాచారం.ఈ ఘటన గ్రామంలో చర్చనీయాంశమై, ఆస్తి వివాదాలు కుటుంబ బంధాలనుదెబ్బతీస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు ఇలాంటి సమస్యలను చట్టపరమైన మార్గంలో పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు.

# టైలర్స్ డే ను జయప్రదం చేయండి

**జిల్లా టైలర్స్ యూనియన్ నాయకులు బాజీ ఉల్లా జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 27 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**



కుట్టు మిషన్ కనిపెట్టి లక్షలాదిమందికి జీవన ఉపాధి కల్పించిన కుట్టు మిషన్ నిర్మాత విలియమ్స్ హో ను స్మరించుకుంటూ ఫిబ్రవరి 28 న జరుపుకునే టైలర్స్ డే ను జయప్రదం చేయాలని గురువారం స్థానిక గాంధీ పార్క్ వద్ద జరిగిన సమావేశంలో జిల్లా టైలర్స్ యూనియన్ నాయకులు బాజీ ఉల్లా విజ్ఞప్తి చేశారు ఇట్టి సమావేశము నందు టైలర్ యూనియన్ నాయకులు పర్వతపు సతీష్ కోలపూడి డేవిడ్ ఎమ్మెస్ సైదులు రామారావు మాస్టర్ శ్రీనివాస్ ఖాదర్ సాబ్ పి వెంకటేశ్వర్లు. వెంకన్న గొట్టే అంజి ఎస్కే సైద తదితరులు పాల్గొన్నారు

# పురపాలక సంఘం ద్వారా ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నిర్వహణ

**పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్ ):**



చొప్పదండి పట్టణ ప్రజలకు శుభవార్త తెలిపిన మున్సిపల్ ఛైర్మెన్, వారు మాట్లాడుతూ.. చొప్పదండి మున్సిపల్ కార్యాలయము ప్రక్కన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేయనైనది. ఇట్టి వాటర్ ప్లాంట్కు ఊరిలోని మంచినీళ్ల బావి నుండి నీటిని తీసుకొని శుద్ధి చేసి ప్యూరిఫైడ్ వాటర్ అందించడం జరుగుచున్నదని, 20 లీటర్ల క్యాను కేవలం 5/- రూపాయల కాయిన్ బాక్స్ లో వేసి ప్యూరిఫైడ్ వాటర్ పొందగలరని చొప్పదండి పట్టణ ప్రజలు ఇట్టి అవకాశమును సద్వినియోగము చేసుకొనగలరని పట్టణ ప్రజలను కోరినారు.ఇట్టి కార్యక్రమములో కౌన్సిలర్ పిట్టల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల గంగయ్యగౌడ్, బిజెపి నాయకులు చిల్ల శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు - ఏడీఏ శ్రీనివాస్





**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 26 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండల కేంద్రంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను కొత్తగా బాధ్యతలు చేపట్టిన సహాయ వ్యవసాయ సంచాలకులు డి. శ్రీనివాస్ గారు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీ విత్తనాలు లేదా సిఫార్సు లేని బయో మందులు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎరువులతో పాటు ఇతర పురుగు మందులు లేదా సూక్ష్మ పోషకాలను బలవంతంగా కలిపి అమ్మకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే విక్రయాలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి గౌరీ దేవి మరియు స్థానిక డీలర్లు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలోఉచిత కంటి వైద్య శిబిరం,

**భీమారం ఎస్సై ఏ. రాజేందర్, జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 26:**




భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం రోజున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు భీమారం ఎస్సై ఏ. రాజేందర్ తెలిపారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్ మాట్లాడుతూ రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,(ఐపీఎస్) ఆదేశానుసారం, అరైవ్, అలైవ్, కార్యక్రమంలో భాగంగా భీమారం గ్రామ ప్రజలకు, ఆటో డ్రైవర్లకు, మిగతా వివిధ రంగాలలోని వ్యక్తులకు, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్ గా తెలంగాణ...

**● 2047 నాటికి ఈ రంగంలో తిరుగులేని శక్తిగా రాష్ట్రం**

**● 'ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం' అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు**

**● 'ట్రాన్స్ పోర్ట్ లాజిస్టిక్ ఇండియా 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు**




తెలంగాణను దేశంలోని అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్ లల్లో ఒకటిగా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఆ దిశగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ ఇంటిగ్రేషన్, పాలసీ అండ్ రెగ్యులేటరీ ఫెసిలిటేషన్, సస్టైనబిలిటీ అండ్ గ్రీన్ లాజిస్టిక్స్, స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఇన్నోవేషన్ తో కూడిన 'ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం' అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ముంబై లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ లో 'మెస్సే ముంచెన్ ఇండియా(మెస్సే ముంచెన్ జర్మనీ అనుబంధ సంస్థ)' నిర్వహిస్తోన్న 'ట్రాన్స్ పోర్ట్ లాజిస్టిక్ ఇండియా 2026' సదస్సులో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దేశ ఆర్థిక గమనాన్ని నిర్దేశించే కీలక రంగాల్లో ప్రధానమైన 'లాజిస్టిక్ రంగం'లో 2047 నాటికి తెలంగాణను తిరుగులేని శక్తిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. భౌగోళిక విస్తీర్ణంలో పదకొండు, జనాభాలో పన్నెండో స్థానంలో ఉన్న తెలంగాణ వాటా దేశ జీడీపీలో ప్రస్తుతం 5 శాతంగా ఉందన్నారు. దీనిని 2047 నాటికి 10 శాతానికి పెంచాలనే సంకల్పంతోనే 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ కు శ్రీకారం చుట్టామన్నారు. 3 ట్రిలియన్ డాలర్లకు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చేర్చాలనే లక్ష్య సాధనలో లాజిస్టిక్ రంగానిదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసుల పునర్నిర్మాణం, ఏఐ ఆధారిత ఇంటెలిజెంట్ లాజిస్టిక్స్, సస్టైనబిలిటీ అనే మూడు ప్రధాన మార్పులు లాజిస్టిక్స్ రంగాన్ని సమూలంగా మార్చేస్తున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో భౌగోళికంగా మనకున్న అనుకూలతలను 'డిజైన్ అడ్వాంటేజ్'గా మార్చుకుని సత్తా చాటేలా ముందుకెళు_న్నామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో ఫేజ్ -- 2, కొత్త ఎయిర్ పోర్టులు, డ్రై పోర్టు, తెలంగాణ లాజిస్టిక్స్ పాలసీ 2.0, లాజిస్టిక్ హబ్స్ తదితర ప్రాజెక్టులు ఈ రంగంలో రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా మార్చుతాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఇతర భాగస్వామ్య పక్షాల సహకారంతో లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన రెడీ టూ వర్క్ ఫోర్స్ ను తయారు చేస్తున్నామని పునరుద్ఘాటించారు. కేవలం వస్తువులను ఉత్పత్తి చేయడమే కాకుండా, వాటిని ప్రపంచం ఊహించని వేగంతో డెలివరీ చేసి 'లాజిస్టిక్ పవర్ హౌస్'గా ఎదిగే సత్తా తెలంగాణకు ఉందని స్పష్టం చేశారు. మల్టీ మోడల్, రైల్ లింక్డ్ అసెట్స్, ఎయిర్ కార్గో, కోల్డ్ చైన్, గ్రేడ్ -- ఏ వేర్ హౌజింగ్, ఆటోమేషన్, డిజిటల్ ప్లాట్ ఫామ్స్, గ్రీన్ మొబిలిటీ తదితర కేటగిరీల్లో పెట్టుబడులు పెట్టి 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం కావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. వేగవంతమైన అనుమతులు, పారదర్శకమైన పాలసీలు, ప్రోత్సాహకర విధానాలతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# జూబ్లీహిల్స్ మెట్రోస్టేషన్ సమీపంలో భారీ అగ్నిప్రమాదం




హైదరాబాద్: నగరంలోని జూబ్లీహిల్స్ మెట్రోస్టేషన్ సమీపంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఓ వస్త్ర దుకాణంలో మంటలు ఎగసిపడ్డాయి. అక్కడ ఏర్పాటు చేసిన గోపురం డెకరేషన్‌కు మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం జరిగింది. మూడు ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.



# రాఖీ పండక్కి భోగి

కథానాయకుడు శర్వానంద్.. దర్శకుడు సంపత్ నంది కలయికలో 'భోగి' పేరుతో ఓ పాన్ ఇండియా చిత్రం ముస్తాబవుతోంది. కేకే రాధామోహన్ నిర్మాత. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా రక్షా బంధన్ సందర్భంగా ఆగస్టు 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటిస్తూ బుధవారం ఫస్ట్‌లుక్‌ని పంచుకుంది. సాధారణంగా చాక్లెట్‌బాయ్‌లా ప్రేమకథల్లో ఒదిగిపోయే శర్వా.. ఈ సినిమాలో తను పోషిస్తోన్న గంగ పాత్ర కోసం ఓ కొత్త మేకోవర్‌ని చూపించారు. మాసిన జుట్టు.. డార్క్ స్కిన్.. గుబురు మీసాలతో చేతిలో కత్తి పట్టుకుని రగ్గడ్ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సిద్ధం చేసిన భారీ సెట్‌లో రెండు యాక్షన్ ఘట్టాల్ని తెరకెక్కిస్తున్నారు. 1960ల నాటి ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దుల్లో సాగే ఆసక్తికర కథతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా దీన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: కిశోర్ కుమార్ మన్నె.



# వృషకర్మ ప్రపంచంలోకి ఆ రోజే

'తండేల్' విజయం తర్వాత కథానాయకుడు నాగచైతన్య నుంచి రానున్న సినిమా 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర సంస్థలు నిర్మిస్తున్నాయి. మీనాక్షి చౌదరి కథానాయిక. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర గ్లింప్స్‌ను మార్చి 5న విడుదల చేయనున్నట్లు బుధవారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను నెట్టింట పంచుకున్నారు. ఈ గ్లింప్స్‌తో ఈ చిత్ర ప్రపంచాన్ని.. దీని కథను ప్రేక్షకులకు పరిచయం చేయనుంది చిత్రబృందం. చైతూ ఈ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో అర్జున్ అనే నిధి అన్వేషకుడిగా అలరించనున్నారు. ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.



# ఆ లోటు తీరింది: రాజమౌళి

"బాహుబలి', 'ఈగ' లాంటి సినిమాలు చేస్తున్నప్పుడు మన దగ్గర మోషన్ క్యాప్చర్ సాంకేతికత అందుబాటులో ఉంటే బాగుండేదని అనుకునేవాణ్ని" అని దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి అన్నారు. ఇప్పుడా సాంకేతికత అన్నపూర్ణ స్టూడియోలో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఇప్పటికే 'వారణాసి' సినిమా కోసం అన్నపూర్ణలోని ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని వాడి కీలక సన్నివేశాలు తీశామని.. అవి అద్భుతంగా వచ్చాయని తెలియజేశారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ఏ అండ్ ఎం మోషన్ క్యాప్చర్ ల్యాబ్‌ను ఆవిష్కరించారు. ఈ సాంకేతికతను అన్నపూర్ణ సంస్థ, శోభు యార్లగడ్డ మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా అందుబాటులోకి తెచ్చాయి. ఈ సందర్భంగా దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ..

"భారతదేశంలో ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులు ఉన్నారు. కానీ, ఆ అధునాతన సౌకర్యాలు ఇక్కడ లేవు. కానీ, ఇప్పుడా లోటు ఏ అండ్ ఎంతో తీరిపోయింది. దీని ద్వారా ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ ఆలోచనాధోరణిని అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లొచ్చు. నేను ప్రపంచవ్యాప్తంగా చూసిన మోషన్ క్యాప్ ల్యాబ్‌లలో ఏ అండ్ ఎం అత్యంత కచ్చితమైనది. పని తీరు చాలా గొప్పది. 'వారణాసి'లోని కీలక సీన్స్ ఇక్కడే షూట్ చేశాం. ఫలితాలు అద్భుతంగా వచ్చాయి" అన్నారు."ఇప్పుడు భారత సినిమా ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇదింకా ఎత్తుకు చేరాలి" అన్నారు అన్నపూర్ణ స్టూడియోస్ అధినేత, హీరో నాగార్జున. ఈ కార్యక్రమంలో శోభు యార్లగడ్డ, బ్రెట్ ఇనెసన్ తదితరులు పాల్గొన్నారు.



# 'బేబీ' ఫేమ్ వైష్ణవి చైతన్య కోలీవుడ్ ఎంట్రీ.. జీవీ ప్రకాష్ సరసన హీరోయిన్ ఛాన్స్

బేబీ' చిత్రంతో ఓవర్‌నైట్ స్టార్‌డమ్ తెచ్చుకున్న నటి వైష్ణవి చైతన్య.. కోలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. సంగీత దర్శకుడిగానే కాక నటుడిగానూ బిజీగా ఉన్న జీవీ ప్రకాష్, ప్రస్తుతం వరుసగా వినూత్న చిత్రాల్లో నటిస్తున్నాడు. ఆయన హీరోగా విఘ్నేష్ కార్తిక్ దర్శకత్వంలో రూపొందుతున్న కొత్త సినిమాలో వైష్ణవి చైతన్యను హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం.

గతంలో అజిత్ హీరోగా వచ్చిన 'వలిమై' చిత్రంలో చిన్న పాత్రలో మెరిసిన వైష్ణవి.. ఇప్పుడు జీవీ ప్రకాష్? సినిమాతో హీరోయిన్‌గా పూర్తి స్థాయిలో కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇక లవ్ మీ, జాక్ చిత్రాల్లో నటించిన వైష్ణవికి ఆశించిన స్థాయి విజయాలు రాలేదు. ప్రస్తుతం 'బేబి' కాంబినేషన్‌ను రిపీట్ చేస్తూ ఆనంద్ దేవరకొండకు జంటగా 'ఎపిక్' చిత్రంలో నటిస్తోంది. ఇందులో ఆమె కదలి అనే పాత్ర పోషిస్తోంది. '90స్' వెబ్ సిరీస్ ఫేమ్ ఆదిత్య హసన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తోంది.



# 'పెద్ది' క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన చిత్ర బృందం.. సెకండ్ సింగిల్ ఎప్పుడంటే?


'చికిరి చికిరి' అంటూ అటు యూత్‌ను, ఇటు సోషల్ మీడియాను ఓ ఊపు ఊపేశారు రామ్ చరణ్ . పాటలో చరణ్ వేసిన హుక్ స్టెప్‌ను ఎంతమంది రీక్రియేట్ చేశారో లెక్కలేదు. ఇప్పుడు అలాంటి మ్యాజిక్ మరోసారి చేయడానికి సిద్ధమవుతున్నారు. ఆయన కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'పెద్ది' జాన్వీ కపూర్ కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ సినిమా నుంచి మరో పాట యువతను ఆకట్టుకోవడానికి సిద్ధమైంది.'నీ అయ్య వడ్డీ... నీ బిడ్డ కడితే నువ్వేమి పొడిచావనే!! రై రై రారా రై రై రారా..' అంటూ సాగే పాటను మార్చి 2న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ రామ్ చరణ్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "ఈ పాట మిమ్మల్ని మరింత ఉత్తేజితం చేస్తుంది" అని పేర్కొన్నారు. తొలుత అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఈ మూవీ మార్చి 27న విడుదల కావాల్సి ఉంది. ఇంకా కొంత భాగం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెండింగ్ ఉండటంతో ఏప్రిల్ 30కి వాయిదా పడింది. మరోవైపు 'చికిరి చికిరి' పాట రికార్డులు కొనసాగుతూనే ఉన్నాయి. తెలుగు లిరికల్ వీడియో ఇప్పటికే 175 మిలియన్ల వ్యూస్ దాటేసింది.

# క్రేజీ మల్టీస్టారర్.. ప్రకటించిన అనిల్ రావిపూడి



చిరంజీవితో 'మన శంకరవరప్రసాద్ గారు' తర్వాత దర్శకుడు అనిల్ రావిపూడి చేయబోయే సినిమాపై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకూ చేయని సరికొత్త కథాంశంతో సినిమా ఉంటుందని ఇప్పటికే ఆయన ప్రకటించారు. ఈ క్రమంలో తన కొత్త సినిమా వివరాలను వెల్లడించారు. వెంకటేశ్ కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రల్లో తన తర్వాతి చిత్రాన్ని చేస్తున్నట్లు గురువారం అనిల్ ప్రకటించారు."మొదటి 'వంద కోట్ల బొమ్మ' కొట్టిన హీరో వెంకటేశ్ గారితో.. 'మొదటిసారి బొమ్మ' తీసే అవకాశం ఇచ్చిన హీరో నందమూరి కల్యాణ్‌రామ్ గారితో కలిసి 2027 మొదటి పండగకి మీ, ముందుకు వస్తున్నాం"

# ఫ్యాన్స్‌కు ఫుల్ మాస్ ట్రీట్.. ఐదోసారి అదే దర్శకుడితో అజిత్ కుమార్



కోలీవుడ్ స్టార్ అజిత్ కుమార్, మాస్ డైరెక్టర్ శివ కాంబినేషన్ అనగానే వీరం, వేదాళం, వివేగం, విశ్వాసం వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు గుర్తొస్తాయి. ఇప్పుడు మరోసారి ఈ సక్సెస్‌ఫుల్ జోడీ బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. అజిత్ తన 65వ ప్రాజెక్ట్ కోసం మరోసారి శివకే మొగ్గు చూపినట్లు కోలీవుడ్ సమాచారం.ఇటీవలే ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన శివ, అజిత్‌తో తన తదుపరి చిత్రం గురించి స్పందించారు. అభిమానులు చాలా కాలంగా తమ కాంబినేషన్ కోసం ఎదురుచూస్తున్నారని, సరైన సమయంలో దీనిపై అధికారిక ప్రకటన వస్తుందని చెప్పారు.ఈసారి స్టోరీ విషయంలో ఓ కొత్త ప్రయోగాన్ని చేయబోతున్నామని శివ హింట్ ఇచ్చారు. సూర్య హీరోగా శివ తీసిన 'కంగువ' చిత్రం డిజాస్టర్ అయింది. ఈ నేపథ్యంలో అజిత్‌తో ఎలాంటి సినిమా చేయబోతున్నాడా అనే ఆసక్తి నెలకొంది.

# జాతీయ ఫెన్సింగ్ క్రీడా శిక్షకుడిగా శిక్షణ పొందిన విజయ్ గోగులమూడి

**గన్నవరం: జన సముద్రం ప్రతినిధి సురేష్**



పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలా నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత జాతీయ క్రీడా ప్రాధికార సంస్థలో జాతీయ ఫెన్సింగ్ శిక్షకుడిగా శిక్షణ పూర్తి చేసిన కోచ్ విజయ్ గోగులమూడి. కృష్ణా జిల్లా గన్నవరం మండలం చిన్న అవుటపల్లి గ్రామానికి ప్రాముఖ వ్యాయామ ఉపాధ్యాయులు , ఏకత్వా పాఠశాల వ్యాయామ విద్యా విభాగధిపతి విజయ్ గోగులమూడి భారత జాతీయ క్రీడా ప్రాధికార సంస్థ (సాయ్) ఆధ్వర్యంలో గత ఆరు వారాలుగా జరిగిన ఈ శిక్షణా కాలంలో ఆయన ఫెన్సింగ్ క్రీడకు సంబంధించిన ఆధునిక మెళకువలు, ఉత్తమ శిక్షణ పద్ధతులపై అవగాహన సాధించారు. దేశంలోనే కీలకమైన క్రీడా శిక్షణ కేంద్రం నుండి ఈ గుర్తింపు పొందడం ద్వారా, విజయ్ ఇకపై స్థానిక క్రీడాకారులకు జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణను అందించనున్నారని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధి నాగరాజు తెలిపారు.

ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ పాటియాలాలోని జాతీయ సంస్థలో శిక్షణ పొందడం ద్వారా ఖడ్గ యుద్ధ క్రీడలో ఉత్తమ మెళుకువలు కీలక శిక్షణ అంశాలు నేర్చుకున్నానని, ఇక్కడ అభ్యసించిన క్రీడా అంశాలు ఉపయోగించి గ్రామీణ ప్రాంత క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడమే నా లక్ష్యం అని తెలిపారు. విజయ్ ఈ శిక్షణ పూర్తి చేయడం పట్ల ఏకత్వా పాఠశాల యాజమాన్యం అమరనేని మనోజ్, క్రీడా సంఘం నాయకులు, ఆంధ్రప్రదేశ్ ఖోఖో సంఘం మాజీ అధ్యక్షులు టీఎస్ఆర్కే ప్రసాద్, స్థానిక క్రీడాకారులు, క్రీడా అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

# జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి సౌజన్యంతో అంగన్వాడి పిల్లలకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 26:**

ఒంటిమిట్టమండలం,నరవకాటిపల్లి గ్రామం, ఆరుంధతికాలనీ లోని అంగన్వాడీ స్కూల్ లోని పిల్లలకు జడ్పీటీసీ ముద్దు క్రిష్ణ రెడ్డి సౌజన్యంతోతో గురువారం ప్లేట్లు, గ్లాసులు ఒంటిమిట్ట మండలటీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్ పంపిణీ చేశారు, ప్లేట్లు గ్లాసుల పంపిణీలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వి. నరసింహులు, ఎస్.సి. సెల్ సభ్యుడు యం. పెద్ద సుబ్బయ్య, 7 వ వార్డు సభ్యుడు జి. రామయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లోటీడీపీ కార్యకర్తలు,అంగన్వాడీ స్కూల్ టీచర్ యం. వెంకటసుబ్బమ్మ, ఆయా వి. సావిత్రి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ ముద్దు క్రిష్ణ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# హనుమాన్ జంక్షన్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు

**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**



పాల వ్యాపారస్తులు వద్ద తనిఖీలు నిర్వహించి శాంపిల్స్ సేకరించిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ గోపాలకృష్ణ. ఇటీవల రాజమండ్రిలో పాలు కల్తీ జరిగి కొంతమంది మృతి చెందగా దానిని దృష్టిలో ఉంచుకొని కృష్ణా జిల్లా ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా వ్యాప్తంగా వ్యాపారస్తులు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నామని ముందుగా శాంపిల్స్ సేకరించి వాటిని ల్యాబ్ పంపించిన తర్వాత వచ్చిన రిజల్ట్స్ ని బట్టి చర్యలు ఉంటాయని అన్నారు. ఎవరైనా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి పాలు కల్తీ చేసి వ్యాపారం సాగిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని నిన్న మచిలీపట్నంలో చేసాం నేడు హనుమాన్ జంక్షన్ లో చేశామని మరల ఆకస్మిక తనిఖీలు కొనసాగుతూనే ఉంటాయని అన్నారు. ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఏది గేద పాలు ఏది కల్తీ పాలు అన్న విషయాలు తెలుసుకోవాలని నాణ్యమైన పాలు అమ్మే వారి దగ్గర మాత్రమే పాలు కొనుగోలు చేయాలని సూచించారు.

# మదనపల్లిలో రూ. 24 లక్షల విలువ చేసే కూల్ లిప్స్ సీజ్ : జిల్లా ఎస్పీ





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 26 ఫిబ్రవరి :-**

జిల్లా కేంద్రం మదనపల్లి టౌన్ నీరుగట్టువారిపల్లెలో గురువారం తెల్లవారుజామున కార్డెన్ సర్చ్ నిర్వహించినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. గురువారం ఎస్పీ మాట్లాడుతూ అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి ఆధ్వర్యంలో 150 మంది పోలీసులు రంగంలోకి దిగి కాట్లాటపల్లి రోడ్డు, రామిరెడ్డి లేఔట్‌లో 28 బైక్‌లు సీజ్ చేశామన్నారు. పోప్ క్టా యాక్ట్ పై వాయల్పాడు, చౌడేపల్లి, మదనపల్లి లో నాలుగు కూల్ లిప్స్ కేసులు సునమోదు చేశామని ఎస్పీ తెలిపారు.

# చిన్న వెంకన్న సేవలో కర్నూలు ఎంపీ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 26 ద్వారకాతిరుమల .**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తీపాటి నాగరాజు పంచాలింగల గురువారం ఉదయం ఆలయానికి విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలుకుగా అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.ఏఈవో మెట్టపల్లి దుర్గారావు స్వామి వారి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న సేవలో ఏపీ అడ్వొకేట్ జనరల్



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 26 ద్వారకాతిరుమల .**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాల పాటి శ్రీనివాసు కుటుంబ సమేతంగా గురువారం ఉదయం ఆలయానికి విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలుకుగా అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు,స్వామివారిప్రసాదాలనుశేషవస్త్రాన్ని సమర్పించారు. ఏఈవో మెట్టపల్లి దుర్గారావు స్వామి వారి జ్ఞాపికను అందించారు.

# ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల బ్యాక్ లాక్ సీట్ల భర్తీ కొరకు ప్రవేశ పరీక్ష వాయిదా. డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎస్ . శ్రీదేవి

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా , ఫిబ్రవరి 26.**

ఆంధ్రప్రదేశ్ లోని గురుకుల పాఠశాలలు , రెసిడెన్షియల్ స్కూల్లో గతంలో భర్తీ చేయగా మిగిలిన సీట్ల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్షను 08.03.2026 (ఆదివారం) కు మార్చినట్లు గుంటూరు జిల్లా డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎస్. శ్రీదేవి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 6 వ తరగతి మరియు 7 వ తరగతి ప్రవేశపరీక్ష మార్చి 8 ,2026 తేదీన ఉదయం 10.00 గంటల నుండి 11.30 గంటల వరకు , 8 వ తరగతి, 9 వ తరగతి, 10 వ తరగతి ప్రవేశ పరీక్ష ఆరోజు మధ్యాహ్నం 2.00 గంటల నుండి 3.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.

01.03.2026 తేదీన యధావిధిగా 5 వ తరగతి ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష

ఆదివారం నాడు (01.03.2026) యధావిధిగా ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 9.00



గంటలనుండి11.00 గంటల వరకు జరుగుతుందని , అదేవిధంగా ఇంటర్మీడియట్ (జనరల్ ) ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 12.00 గంటల నుండి 1.30 వరకు, ఐఇటి / ఎన్ ఈ ఈ టి ప్రవేశ పరీక్ష ఆరోజు మధ్యాహ్నం 3.00 గంటలో నుండి 4.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

**ప్రవేశపరీక్ష పై అవగాహన**

గురుకుల విద్యా సంస్థల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష పై అభ్యర్థులకు తల్లిదండ్రులకు హాల్ టికెట్ డౌన్లోడ్ సూచనలు ఇచ్చారు. 1. కాండిడేట్ లాగిన్ పై క్లిక్ చేయాలి. 2 లాగి అయిన తర్వాత , ఎడమవైపు మెనూలో ఉన్న హాల్ టికెట్ పై క్లిక్ చేయాలి. 3. హాల్ టికెట్ డౌన్లోడ్ చేసి ప్రింట్ తీసుకోవాలని సూచించారు.

**పరీక్షా కేంద్రాలు**

ఇంటర్మీడియట్ (జనరల్) మరియు ఐఇటి / ఎన్ ఈ ఈ టి పరీక్షలకు పరీక్ష కేంద్రాలు ఒకటేనని తెలిపారు.

అభ్యర్థులు మరియు తల్లిదండ్రులు ఈ సమాచారాన్ని గమనించి నిర్ణీత తేదీ . సమయానికి పరీక్ష కేంద్రాలకు హాజరు కావాల్సిందిగా తెలిపారు. ఇతర వివరాలకు దగ్గరలోని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నీ సంప్రదించవచ్చు అని తెలిపారు.

# ప్రజల సమస్యలు, ఆరోగ్య భద్రత, అత్యవసర వైద్య సదుపాయాలపై గళమెత్తిన ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా ఫిబ్రవరి 26 ద్వారకాతిరుమల.**

అసెంబ్లీ సమావేశాల్లో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా గోపాలపురం నియోజకవర్గానికి చెందిన 1,027 మందికి రూ.9 కోట్లు 20 లక్షల ఆర్థిక సహాయం అందించి, ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా వందలాది మంది ప్రాణాలను కాపాడేందుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే అసెంబ్లీలో హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే గోపాలపురం నియోజకవర్గం గుండా వెళ్లే నేషనల్ హైవే-16 పై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ప్రస్తుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా



**అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.**

సిహెచ్సిఎస్ అప్‌గ్రేడ్ చేయాలని, హైవే సమీపంలో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.చిన్న తిరుపతి గా ప్రసిద్ధి చెందిన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానానికి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు విచ్చేస్తున్న నేపథ్యంలో, అక్కడి ప్రభుత్వ పీహెచ్సీను సిహెచ్సి గా అభివృద్ధి చేసి భక్తులు, స్థానిక ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో ప్రభుత్వ కో-పీహెచ్సీ నిర్మాణానికి రైతు దుగ్గిరాల రత్నాజీ స్వచ్ఛందంగా మూడు ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇవ్వడం అభినందనీయం అని పేర్కొంటూ, ఆ కేంద్ర నిర్మాణాన్ని వేగవంతం చేసి గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజల ప్రాణ భద్రత, ఆరోగ్య సేవల అభివృద్ధి, మరియు నియోజకవర్గ సంక్షేమమే లక్ష్యంగా అసెంబ్లీలో ప్రజల తరఫున బలంగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు స్వరాన్ని వినిపించారు.

# సీసీ రోడ్డుకి భూమి పూజ చేసిన సొసైటీ చైర్మన్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఫిబ్రవరి 26 ద్వారకా తిరుమల.**

ద్వారక తిరుమల మండలం తిరుమల పాలెం గ్రామంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ఉపాధి హామీ నిధులు నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేశారు. వాటిని తిరుమలంపాలెం గ్రామం నుంచి పావులూరివారిగూడెం వెళ్లే ప్రధాన రహదారి సి సి రోడ్ నిర్మాణానికి గురువారం భూమి పూజ చేసి పని ప్రారంభించిన తిరుమలంపాలెం సొసైటీ చైర్మన్ మాసిరెడ్డిహరిబాబుఅనంతరంఆయన మాట్లాడుతూ.



ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు పాటించి సిసి రోడ్ నిర్మాణం చేయాలని త్వరితగతిన పని పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్కు సూచించారు . రోడ్ నిర్మాణ పనులు పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ను ఆదేశించారు.గ్రామానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకి , మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణకి గ్రామ పార్టీ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పావులూరి నెహ్రూ ,పాకలపాటి రామచంద్రం , మాశిరెడ్డి గాంధీ , కార్యదర్శి గుంపుల లక్ష్మణ రావు , దావులూరి ప్రసాద్ ,వెలిగట్ల నాగేశ్వరరావు , భీమడోలు వెంకన్న , సుబ్బారావు, దాసరి బాబుజీ , షేక్ మీరా,తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు కలెక్టర్ ఆదేశాల మేరకు రాయవరం గ్రామ భూములు పరిశీలన

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 26.**

పల్నాడు జిల్లా ఆదేశాల మేరకు రాయవరం గ్రామానికి చెందిన గాలి బ్రహ్మయ్య , కడియం సైదారావు అనువారు దాఖలు చేసిన గీరెవిన్యూ క్లినిక్ అర్జీగీ విషయమై గురువారం నాడు మాచర్ల ఎమ్మార్వో బి. కిరణ్ కుమార్ రాయవరం గ్రామ సర్వే నెంబర్లు 744,468,387 ల కు సంబంధించిన భూములను రెవిన్యూ రికార్డులు ప్రకారం పరిశీలించారు. రికార్డులను పరిశీలించిన అనంతరం సర్వే ప్రభుత్వ భూమి అని నిర్ధారించిన యెడల




ఆక్రమణ దారులు పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాచర్ల మండల సర్వేయర్ ఇతర రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి.

**మైలవరం ఫిబ్రవరి 26:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి.అశోక్)**

అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో గడచిన ఐదేళ్లలో మండల అభివృద్ధికి కృషి చేశానని మైలవరం మండల పరిషత్ అధ్యక్షురాలు ఇస్లావత్ ప్రసన్న రాణి స్పష్టం చేశారు. మైలవరం మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్న రాణి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె అధ్యక్షోపన్యాసం చేశారు. ఆమె మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో మండలంలో అవసరమైన అభివృద్ధి పనులను అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. ఎటువంటి వివాదాలకు, విభేదాలకు తావు లేకుండా అభివృద్ధి విషయంలో తనకు సహకరించిన అందరికీ



ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీడీవో పి అనురాధ మాట్లాడుతూ మైలవరం మండలంలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. మిగిలిన అభివృద్ధి పనులను కూడా ప్రాధాన్యత క్రమంలో అధికారుల సహకారంతో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వెలుగు ఏపిఎం శామ్యూల్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. అదేవిధంగా మిగిలిన శాఖల అధికారులు తమ తమ శాఖల పనితీరును వివరించారు. అనంతరం వచ్చే ఏప్రిల్ నెలలో ఎంపీపీ ఎంపీటీసీలు సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీడీవో అనురాధ ఎంపీటీసీలను, సర్పంచ్లను, ఎంపీపీని ఘనంగా సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం ప్రజాప్రతినిధులు పలువురు మాట్లాడుతూ తమకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు, సహకరించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కమిటీల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు జోగి రమేష్ .

**మైలవరం,ఫిబ్రవరి26:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

లివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కమిటీలు ఏర్పాటులో భాగంగా నేడు మైలవరం నియోజకవర్గం,మైలవరం పట్టణము లో ఏర్పాటు చేసిన సంస్థాగత నిర్మాణ కమిటీల సమావేశంలో ముఖ్య అధితులుగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మరియు మైలవరం నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయకర్త జోగి రమేష్ మరియు వివిధహోదాలలో ఉన్న రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు పి. శీను మైలవరం మండలపార్టీ అధ్యక్షులు దేవరకొండ ఆంజనేయులు. మైలవరంమార్కెట్‌యార్డ్‌మాజీఅప్పిడి సత్యనారాయణ రెడ్డి. వైసీపీ నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు





## నారాయణ స్కూల్ లో ఘనంగా ఎస్ ఎల్ సి కార్యక్రమం.



**మైలవరం, ఫిబ్రవరి 26: జనసముద్రంన్యూస్ ప్రతినిధి :( జి అశోక్)**

మైలవరంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందించాలనే లక్ష్యంతో ఎస్ ఎల్ సి ప్రోగ్రామ్ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల క్లస్టర్ ప్రిన్సిపల్ సత్యానంద్, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ "విద్య అనేది కేవలం పుస్తకాల జ్ఞానానికే పరిమితం కాకుండా, విద్యార్థులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దాలి, అందుకు ఎస్ ఎల్ సి వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ గుణాలు, బాధ్యతా భావం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి అని ఈ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని పొందుతారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నాయకత్వ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, టైమ్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై అవగాహన కల్పించే విధంగా వివిధ యాక్టివిటీ లను ఏర్పాటు చేశారు. వీటిలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఇది తమ పిల్లలలో వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.

## నైతిక విలువలతో నేర్చుకున్న విద్య అమృతంతో సమానం. దేశాయి.మార్కా రెడ్డి





**లక్కిరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 26**

నైతిక విలువల తో నేర్చుకున్నవిద్య అమృతంతో సమానమని రిటైర్డ్ డిప్యూటీ డీ.యం.హెచ్,ఓ,మరియు కెరీర్ గైడెన్స్ వక్త దేశాయి మార్కారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక నలంద విద్యానికేతన్ పాఠశాల నందు నైతిక విలువలపై విద్యార్థులకు మానవత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతోపాటు నైతిక విలువలతో కూడిన విద్య అవసరమని తెలియజేశారు. నైతిక విలువలతో నేర్చుకున్నవిద్య అమృతంతో సమానమని కూడా తెలియజేశారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి అలవర్చుకోవాల్సిన నైపుణ్యాలు, మెదడు సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఆచరించాల్సిన మెలకువలపై చక్కగా వివరించారు. తరువాత మానవత ఉపాధ్యక్షుడు కొలిమి పక్కిరయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఒకరికొకరు పోటీతత్వం తో వున్నతమైన స్థానాన్ని చేరుకోవాలని తెలియజేశారు. అలాగే విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని చెప్పారు అనంతరం అత్యధిక మార్కుల సాధించిన మరియు ప్రతిభ చూపించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహామ్ తో పాటు ప్రశంశా పత్రం కూడా అందజేశారు. అనంతరం మానవత మండల అధ్యక్షులు టి.ఉమాపతి రెడ్డి విద్యార్థి నెలరోజుల విద్యా దీక్ష 20 సూత్రాల పత్రాలను విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలసుబ్రమణ్యం,కార్యదర్శి శివయ్య,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అశీక్కమ్మ తల్లి గుడి వద్ద నూతన గదులు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పాలంకి విజయభాస్కర్ రెడ్డి.



**రెడ్డిగూడెం,ఫిబ్రవరి :26 జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

రెడ్డిగూడెం గ్రామం కాపుల బజారు నందు అంక్కమ్మ తల్లి గుడి వద్ద నూతన గదుల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న జడ్పీటీసీ సభ్యులు పాలంకివిజయభాస్కర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు..నిర్మాణానికి సహకరించిన పాలంకి విజయభాస్కర్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలియచేసినారు..

## శ్రీ కందాళ వారి వివాహ మహోత్సవం లో పాల్గొన్న యాగంటి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 26;**

హైదరాబాద్ లోని శ్రీ లక్ష్మీ ఏసి కన్వెన్షన్ హాల్ నందు సాగర్ సిమెంట్ హెచ్ఆర్ మేనేజర్ శ్రీ కందాళ శ్రీనివాస రామానుజ చార్యులు కుమార్తె వివాహ మహోత్సవానికి పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో యాగంటి మల్లిఖార్జునరావు తో పాటు కెసిపి సిమెంట్ యూనియన్ లీడర్లు శ్రీనివాస్ రెడ్డి మరియు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల దేవస్థానం వారి సోలార్ సిస్టం లైట్స్ కి రక్షణ కరువైంది..!



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 26 ద్వారకాతిరుమల.**

ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి గల రహదారిలో రాత్రి పగలు తేడా లేకుండా నడిచి వచ్చే భక్తుల కోసం కొంతమంది దాతలు సోలార్ సిస్టమ్ లైట్స్ ని దూబచర్ల నుండి ద్వారకాతిరుమల వరకు సోలార్ సిస్టమ్ లైట్స్ ని భక్తుల కోసం వేయించారు. కానీ వాటికి రక్షణ కరువైంది. ఈమధ్య సుమారు ఒక 20 స్తంభాలు వాటికున్న బ్యాటరీలు, లైట్స్, సోలార్స్ అన్ని మాయమైపోతున్నట్లు అందరూ అనుకుంటున్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు వేగివాడ నుంచి కొమ్మర వలస వచ్చి ఉంటున్న నల్లూరి శ్రీను ద్వారా వేరే వ్యక్తి వీళ్ళిద్దరూ కలిసి రోడ్డు ప్రక్కన ఉన్న సోలార్ స్తంభాన్నికి ఉన్న సిమెంటు దిమ్మను పగులకొట్టి ఆ స్తంభాన్ని తీయడానికి ప్రయత్నం చేస్తున్నారు.ఇవే కాకుండా కొమ్మర గ్రామంలో ఉన్న టిఫిన్ హోటల్స్ లో వైర్లు , లైట్స్ గుడిలో ఉన్న మైకులు ఈమధ్య మాయమైపోతున్నడం సాధారణంగా జరుగుతున్నాయి.ఈ విషయమై ద్వారకాతిరుమల పోలీస్ అధికారులు , దేవస్థానం అధికారులు ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## అమ్మ వారి కొలువుల కు దర్శి ఇంచార్జీ గొట్టిపాటి లక్ష్మి



**దొనకొండ ఫిబ్రవరి 26. జనసముద్రం :**

మండలం లోని దొండపాడు గ్రామం నందు గురువారం అమ్మవారి కొలువులు కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ - లలిత్ సాగర్ దంపతులు పాల్గొన్నారు.అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, రమణ యాదవ్, పత్తి వెంకటేశ్వర్లు, క్లస్టర్లు, యూనిట్ & బూత్ ఇంచార్జ్ లు మరియు దొండపాడు గ్రామం టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను సందర్శించిన అధికారులు.



**మైలవరం, ఫిబ్రవరి 26: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి.అశోక్)**

మండలం లోని వెల్వడం - 1 మరియు వెల్వడం - 2 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో జరిగిన పీర్ ఎడ్యుకేట్ ట్రైనింగ్ ను రాష్ట్ర రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ్య కార్యక్రమం అధికారి డా.కిరణ్, జిల్లా రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం అధికారి డా.మాధవి గురువారం సందర్శించారు. యన్ టీ ఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా.సుహాసిని ఆదేశాల మేరకు చంద్రాల పి హెచ్ సీ వైద్యాధికారి డా. ప్రియాంక ఆధ్వర్యంలో వెల్వడం విలేజ్ స్కూల్స్ లోని 10- 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకి వెల్వడం 1&2 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సత్యవాణి, కేజియా కుమార్ ల చే పీర్ ఎడ్యుకేటర్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పిల్లలకి న్యూట్రిషన్, ఎనీమియా, హెల్త్ ప్రాక్టీసెస్, సబ్స్టాన్స్ అబ్యూస్ అండ్ రిస్క్ బిహేవియర్ ప్రివెన్షన్, ఋతు పరిశుభ్రత, మెంటల్ హెల్త్,వైలెన్స్ అండ్ ఇంజురీ సేఫ్టీ ప్రీకాషన్స్ మరియు వివిధ వాటి మీద పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం రాష్ట్ర రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ్య కార్యక్రమం అధికారి డా.కిరణ్ , జిల్లా రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం అధికారి డా.మాధవి ట్రైనింగ్ ను సందర్శించారు. హాజరైన పిల్లలనుప్రశ్నలు అడిగి అవగాహనను పరిశీలించారు. పిల్లలతో ముచ్చటించి తగిన జాగ్రత్తలు, అలవాట్లు నేర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చంద్రాల పిహెచ్సి డాక్టర్ ప్రియాంక,చంద్రాల పిహెచ్సి సి హెచ్ ఓ రాహేలమ్మ, వెల్వడం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సత్యవాణి, కేజియా కుమార్ హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు,ఏఎన్ఎం లక్ష్మి,మరియు ఆశ వర్కర్లు శైలజ, రమణ, ప్రశాంతి,జ్యోతి, వరలక్ష్మి, భాగ్యమ్మ పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కూటమి ప్రభుత్వం కృషి. - మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు.



**మైలవరం**

**ఫిబ్రవరి 26: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు ప్రత్యేక కార్యాచరణతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.

ఇబ్రహీంపట్నం మండలంలోని కిలేశపురం గ్రామంలో రూ.4.2 కోట్ల హడ్కో నిధులతో 33/11 కెవి విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు గురువారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కిలేశపురం గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందుచూపుతో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. దీనివల్ల లో ఓల్టేజీ, బ్రేక్ డౌన్ సమస్య తీరిపోనున్నాయని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలనే ప్రధానలక్ష్యంతో విద్యుత్తు ఉప కేంద్రాల నిర్మాణాలకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

రానున్న వేసవి దృష్ట్యా విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా తగు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం



**జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 26 ;**

జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం మాచర్ల పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త భూసా రామాంజనేయులు పాల్గొని సభ్యత్వాలను నమోదు చేయించారు.

**ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ**

జనసేన పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం కోసం జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు కేవలం గుర్తింపు కార్డులకు మాత్రమే పరిమితం కాకుండా, కష్టపడి పనిచేసే జనసైనికుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ప్రధాన ఉద్దేశమని రామాంజనేయులు పేర్కొన్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సభ్యత్వ నమోదు కింద చెల్లించాల్సిన రుసుము ని కూడా 500 నుంచి 400 రూపాయలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తొలి సభ్యత్వం తీసుకున్న జనసేనాని 2 కోట్ల రూపాయల్ని పార్టీకి విరాళంగా ప్రకటించారన్నారు.

నియోజకవర్గంలోని జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ అభిమానులు, యువత, ప్రతి ఒక్కరూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలని రామాంజనేయులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లాల్ కృష్ణ గౌడ్, సాంబశివరావు, వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య, మదీన్, కృష్ణ బాబు, అంబటి నరసింహారావు, వినోద్, శ్రీహరి, ఫారుక్, సాయి, నరసింహారావు మరియు పలువురు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ముటుకూరు లో ఘనంగా జరిగిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ మహోత్సవం





**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, ఫిబ్రవరి 26;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో వేంచేసి యున్నశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో బ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ తిరునాళ్ళ సందర్భంగా 11విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు.

## వికలాంగుల కుటుంబానికి నేడు ఆర్థిక సహాయం 104,అవార్డుల గ్రహీత పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి



**రేణిగుంట జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 26**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంపాడు బీ.సీ .కాలనీ వాస్తవ్యులు 30 సంవత్సరాల గా దుర్భర జీవితం అనుభవిస్తున్న దివ్యాంగుల వికలాంగుల కుటుంబం కుటుంబంలోని ఐదుగురు అవిటి వారు కావడం ఆ కుటుంబం దుర్భర జీవితం అనుభవిస్తుంది కుటుంబ యజమాని పరుశురాం 52 సంవత్సరాలు క్యాన్సర్ వ్యాధి బాధితుడు ఎలాంటి ప్రభుత్వ సహాయం కు నోచుకోని కుటుంబ యజమాని పరశురాం వారి సతీమణి భార్య మునెమ్మ 48 సంవత్సరాల వయసు ఆమె వయస్సు వణుకు వ్యాధి సోకడం ఆ కుటుంబానికి ఎన్నో రకాల జీవన ఇబ్బందులు ఎదురవుతున్నాయి పెద్ద కుమారుడు రవి 28 సంవత్సరాల వయసు శారీరక వికలాంగులు ఎలాంటి ప్రభుత్వ పెన్షన్ కు నోచుకోని దుర్భర జీవితం గడుపుతున్నాడు రెండవ కుమారుడు వీరభద్రుడు25 సంవత్సరాలు వయసు మానసిక దివ్యాంగులుడు ఎలాంటి ప్రభుత్వ పెన్షన్ అందని దివ్యాంగులుడు మూడవ సంతానం కుమార్తె రాజేశ్వరి22 సంవత్సరాల మానసిక వికలాంగురాలు ముగ్గురు సంతానం ఇద్దరు కుమారులు ఒక కుమార్తె మానసిక దివ్యాంగులు కావడం ఆ కుటుంబాన్ని పేదరికం వేధిస్తుంది ప్రభుత్వ సహాయం అందని ఆ కుటుంబానికి తొందరగా ప్రభుత్వం ద్వారా పెన్షన్ అందే విధంగా సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులు చూడాలని ఆ కుటుంబానికి జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి స్వయంగా నేడు 27/02/2027 ఉదయం 10 గంటలకు సందర్శించి 10:30 కు ఆర్థిక సహాయం నగదు రూపంలోనూ మరియు ఆ కుటుంబానికి బియ్యం బస్తాలు మరియు కూరగాయలు అందిస్తున్నట్లు ఈ కార్యక్రమం లతా రియాలిటీ యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకులు మధులత కృషి ద్వారా సహాయం అందుతుందని లత రియాలిటీ యూట్యూబ్ ఛానల్ అధినేత ఆధ్వర్యంలో అందిస్తారని పత్రికారంగానికి ప్రత్యేకంగా ఒక ప్రకటనలో లతా రియాలిటీ యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకులు మధులత తెలిపారు.

## 60 మందికి ఉచిత కంటి వైద్య శిబిరం



**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 26 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరంమండలంఇనుగంటివారిపేట సాయిబాబా మందిర 18వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం రాజమండ్రి లైన్స్ క్లబ్ మరియు గౌతమీ నేత్రాలయ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 60 మందికి కంటి పరీక్షలు చేసినట్లు నిర్వాహకులు సత్యం మోహన్ రావు తెలిపారు. అలాగే, ఈరోజు అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియో హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు, గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.